

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 02 అక్టోబర్ 2024 | పేజీలు : 04


# అభివృద్ధితో పాటు సంక్షేమమూ కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఏపిలో ఫించన్ల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది....
- మంత్రి సవిత



పట్టణంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత, కమీషనర్ గోరంట్ల శ్రీనివాసులు

**పెనుకొండ, అక్టోబర్ 01 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కొనసాగించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. మంగళవారం నియోజకవర్గం కేంద్రమైన పెనుకొండ పట్టణంలో 12,13,14వార్డులలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేసిన తదనంతరం మీడియాతో మాట్లాడారు. వైసిపి పాలనలో రాష్ట్రం 40ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని, ఇచ్చిన మాటలన్ని తప్పి జగన్ మాట, మడమ తిప్పేసారన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలుపెట్టాడని, సంక్షేమం తోపాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకపక్క అభివృద్ధితోపాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఆమె తెలియజేశారు. అదే విధంగా పెనుకొండ పట్టణంలో అమృత్ పథకం ద్వారా రూ.87కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పైప్‌లైన్‌లు నిర్మాణం చేపట్టి ఇంటింటికి కొళాయి ద్వారా మంచినీటిని అందజేస్తామని, అదే విధంగా పట్టణంలో ప్రధాన రహదారులలో సెంటర్ లైటింగ్‌కి రూ.10లక్షలతో ప్రతిపాదనలు పంపామని, డివైడర్స్‌కు మధ్యలో ప్లాంటేషన్ కోసం ఒక లక్ష రూపాయలు కేటాయించామని, అదేవిధంగా రైల్వేస్టేషన్, కోనాపురం తారు రోడ్డు కై ప్రతిపాదనలు పంపామని, టిటిడి కళ్యాణ మండపం కోసం రూ.6కోట్లతో మూడు అంతస్తుల నిర్మించడానికి టిటిడి వారు ఆమోదించారని, పెనుకొండలో పేద విద్యార్థుల కోసం ఒక ఏంజెపి స్కూల్ కూడా తెచ్చామని, ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో కొండమీద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కూడా నిర్మిస్తామన్నారు. అంతకు ముందు పెన్షన్ దారులతో పెన్షన్ల పంపిణీ ఎలా ఉందని, పెన్షన్ల వల్ల వచ్చే డబ్బుతో జీవనం ఎలా ఉందని, పంపిణీలో ఏమైనా లోపాలు ఉన్నాయన్న అంశాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమిషనర్ గోరంట్ల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు నంజుండ శ్రీనివాసులు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు తాడిపత్రికి జేసి ప్రభాకర్‌రెడ్డి రాక



జెసి ప్రభాకర్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

- రెండు నెలల తర్వాత జిల్లాకు రాక
- జిల్లా సరిహద్దుల్లో స్వాగతానికి ఏర్పాట్లు
- దసరా తర్వాత కచ్చితంగా తాడిపత్రి వెళ్తానంటున్న పెద్దారెడ్డి
- వేడెక్కనున్న తాడిపత్రి రాజకీయం

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా తాడిపత్రిలో మళ్లీ రాజకీయం వేడెక్కే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెలే , తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఈ నెల మూడో తేదిన తాడిపత్రికి వస్తున్నారు. రెండు నెలల తర్వాత జెసి ప్రభాకర్‌రెడ్డి జిల్లాకు వస్తుండడంతో జిల్లా సరిహద్దు ప్రాంతమన గుత్తి సమీపంలోని బాటలో శుక్లమ గుడి వద్ద భారీ స్వాగతానికి ఆయన మద్దతు దారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జేసి ప్రభాకర్‌రెడ్డికి కొన్నేళ్ల క్రింద బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. రెండు నెలల కింద మళ్లీ గుండె సమస్యలు రావడంతో స్టంట్‌లు వేయించుకున్నట్లు తెలిసింది. కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోనే గత రెండు నెలల నుంచి విశ్రాంతి తీసుకుంటున్నారు. అప్పుడప్పుడు వీడియో సందేశాల ద్వారా తాడిపత్రి ప్రాంతం గురించి, రాజకీయాలు గురించి జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చారు. గురువారం తాడిపత్రికి రెండు నెలల తర్వాత వస్తుండటంతో తాజా రాజకీయాలపై ఏమి మాట్లాడతాడో అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి తాను వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని తరుచూ జిల్లా పోలీస్ అధికారులు కలిసి విన్నవించుకుంటున్న విషయం తెలిసిందే. దసరా తర్వాత తాడిపత్రి కచ్చితంగా వెళ్తానని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చెబుతున్నారు. ఇందుకు పోలీసులు అనుమతిస్తారా...? లేదా అన్నది తెలియరావటం లేదు. ఇటీవల అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్‌ని మాజీ ఎమ్మెల్యేపెద్దారెడ్డి కలిసి తాడిపత్రిలో పరిస్థితులపై ఫిర్యాదు చేశారు. తనను తాడిపత్రిలోకి రానివ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. నా సొంత నియోజకవర్గం, నా సొంత ఇల్లు ఉన్న ప్రాంతానికి నన్ను వెళ్లనివ్వకుండా చేస్తుంటే పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించడం సరైంది కాదని ఆయన అన్నారు. తాడిపత్రిలో గత కొన్ని రోజులుగా మటా ౣ, గంజాయి, ఇసుక అక్రమ రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ఎమ్మెల్యేలు వారి బంధువులు ఇలా చేస్తే చట్టం నుంచి ఏమైనా మినహాయింపులు ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. తాను ఫిర్యాదు చేసిన అంశాల మీద ఎస్పీ చర్యలు తీసుకోకపోతే కచ్చితంగా, జిల్లా ఎస్పీ పకార్యాలయం వద్ద ఆందోళన చేస్తానని ఆయన వెల్లడించారు.

# వంద రోజుల పండుగ ఎందుకో..

- చేనేతలను విస్మరిస్తారా.. వెంకన్నతో ఆటలాడుతారా.. చరిత్రలో నామరూపాలు లేకుండా పోతారు.
- సూపర్‌సిక్స్ ఏమైంది.. - మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ టిడిపి నేతలపై ఫైర్



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్

**సోమందేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

సూపర్ సిక్స్ ఏమైంది, చేనేతలను విస్మరిస్తారా.. సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడుతారా, ఎవరిని ఉద్ధరించారని 100 రోజుల పండుగ మీ అరాచక పాలనను త్వరలోనే ప్రజలు ఎండగట్టే సమయం వస్తుందని చరిత్రలో నామరూపాలు లేకుండా పోతారని మాజీ వైసీపీ మంత్రి ఉషాశ్రీ చరణ్ టిడిపి నాయులపై ఫైర్ అయ్యారు. మంగళవారం మండల పరిధిలోని తుంగోడు గ్రామంలో ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వినర్ గజేంద్ర ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు సూర్య ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉషాశ్రీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వంద రోజుల పండుగ జరుపుకుంటోందని, అయితే ఒక్కటే అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. చేనేతలు అధికంగా ఉన్న పెనుకొండ నియోజకవర్గంలో బిసి సంక్షేమం, చేనేత, శాఖా మంత్రిగా ఉన్న సవిత బిసిలను, చేనేతలను విస్మరించిందన్నారు. సర్పంచులకు విశిష్ట అధికారాలు కట్టబెడుతూ కేంద్రం పంపిన నిధులు ఆపేసి, ఆ నిధులు కావాలంటే తేదపా కండువా కప్పుకోవాలని సర్పంచులను ఇబ్బందులకు గురి చేయడం ఎంత మాత్రం సబబు కాదన్నారు. ప్రజల జోలికి వచ్చిన, సర్పంచులు, నాయకులు జోలికి వచ్చినా వైసీపీ పార్టీ తరుపున పోరాడుతామని, వదిలే సమస్య లేదని, చేనేతలు, బిసి,లపై మాట్లాడే దమ్ముందా సవితమ్మ అంటూ సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో వైసీపీకి పూర్వ వైభవం పొందడం ఖాయమన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ న ఆయకులు రమాకాంత్‌రెడ్డి, జడ్పిటిసి అశోక్, వైస్ ఎ ంపిపి వెంకటనారాయణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ రఫి, బ్రాహ్మణపల్లి సర్పంచు జీలాన్, ఈశ్వర్‌రెడ్డి, గోవిందమ్మ గారి శీన, జయచంద్రారెడ్డి, ఈమాంవలి, ఈడిగ నరేష్, మణతురి ఆదిమూర్తి, గోపాల్‌రెడ్డి, లాలెపల్లి రవి, డాక్టర్‌బాబు, నరసింహమూర్తి, బాబు, వైసీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఫ్రీహోల్డ్ భూముల వెరిఫికేషన్

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యప్రసాద్, ఉన్నతాధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఫ్రీహోల్డ్ భూముల రికార్డుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేస్తాని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ వివరించారు. మంగళవారం అమరావతి సిసిఎ కార్యాలయం నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన, ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారం, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై రెవెన్యూ శాఖ స్పెషల్ సిఎస్ ఆర్.పి.సిసోడియాతో కలసి సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెనుకొండ డివిజన్‌లో వెరిఫికేషన్ ప్రక్రియ కొరకు అనంతపురం జిల్లా నుండి ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లను రిప్పించి వేగవంతం చేశామని, ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించాలని, అధికారులంతా ఆ రోజు తప్పనిసరిగా కార్యాలయాల్లో ఉండాలని, మండల, డివిజన్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్‌డిఓ ఆనంద్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్‌డిఓ మహేష్, కదిరి ఆర్‌డిఓ వంశీకృష్ణ, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై దృష్టి సారించండి

- ఖరీఫ్ నష్టం రూ.1600 కోట్లు - ఆత్మహత్యలు, వలసలు మొదలు కాకనే ఆదుకోండి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

జిల్లాలో ముగ్గురు మంత్రులు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారని, రైతాంగ కష్టాలను గుర్తించి వారిని ఆదుకునే దిశగా దృష్టిసారించాలని అనంతపురం వైసీపీ జిల్లా అద్యక్షులు అనంత వెకటరామిరెడ్డి సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాలలో వేరుశనగ సాగు చేశారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో జులై నుంచి ఆగస్టు చేరే వరకు వర్షాభావ పరిస్థితులు నెలకొని పెట్టిన పంటలు తీవ్రంగా దెబ్బతినిదన్నారు. వేరుశనగ సాగుకు ఎకరాకు రూ.30 నుంచి 35 వేల వరకు సాగు కోసం ఖరు ్చ చేశారని, పెట్టిన పంట చేతికి అందని పరిస్థితుల వల్ల దాదాపు రూ.1600 కోట్ల నుంచి 1800 కోట్ల వరకు రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతాంగాన్ని ఆదుకునే దిశగా జిల్లా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన సూచించారు. రైతులకు గత వైసీపీ ప్రభుత్వంలో రూ.13500 పెట్టుబడి సాయం అందేదని, అయితే టిడిపి ఎన్నికల హామీలో రూ.20వేలు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పినా, ఖరీఫ్ సీజన్ దాటినా రైతులకు సాయం ఊసే లేదన్నారు. ప్రస్తుతం రబి సీజన్ మొ దలు అవుతోందని రైతుకలు 50 శాతం సబ్సిడితో విత్తనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా వేరుశనగ రైతాంగానికి ఖరీఫ్‌లో పంట నష్టపోయినందున ఎకరాకు రూ.30వేలు సాయం అందించాలని ఆయన సూచించారు. అదే విధంగా జిల్లాలో అరకొరగా ఉ న్న భూ గర్భ జలాలతో పంటలు సాగు చేసుకునేందుకై రైతులు బోర్లు వేసుకున్నారని, అయితే దాదాపు 12వేల విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని, దాదాపు 4వేల ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం ఉందని, వాటిని అందించే దిశగా ప్రభుత్వంతో చర్చించే దిశగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు ఉన్నా జిల్లా వాటా తీసుకురావడంలో ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. హెచ్ఎల్‌సి ద్వారా 10.5 టీఎంసీలు వస్తు న్నాయని అందులో 6.5 టీఎంసీలకు మాత్రమే అధికారులు లెక్కలు చెబుతున్నారని, మిగిలిన 4 టీఎంసీల నీరు ఎక్కడికి వెళ్తోందని ఆయన ప్రశ్నించారు. జిల్లాల రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోందని, రైతులు ఆత్మహత్యలు, వసల వైపు రైతులు వెళ్లకముందే వారిని ఆదుకునే దిశగా జిల్లా ప్రజా ప్రతినిధులు జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అందేలా చూడాలన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని ముగ్గురు మంత్రులతోపాటు జిల్లాలోని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏ విధంగా జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలన్న దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్నాం

- ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి
- చంద్రబాబు మరో పదేళ్లు ఏపికి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రం సస్యశ్యామలం

**నల్లమాడ అక్టోబర్ 01 ప్రభాతవార్త,**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లమాడలో ఎమ్మెల్యేతో పాటు మాజీ పల్లె రఘునాథరెడ్డి పాల్గొని అబ్ధిదారులకు ఫింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40సంవ్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల చంద్రబాబునాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తునా న్నరన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు మరో 10ఏళ్లు ముఖ్యమం త్రిగా ఉండాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలన మొత్తం అవినీతి మయం అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అస్తవ్యస్తంగా తయారు చేసి అప్పులు పాలు చేశారని, అలాంటి అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు పోతోందని తెలిపారు. గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దశల వారిగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వామ్యులు కావాలన్నారు. నియోజకవర్గలోని 195 చెరువులకు హంద్రీనీవా ద్వార చెరువులకు కృష్ణా జలాలు అందించి సస్యశ్యామలం చేస్తామన్నారు. తీవ్ర ఆర్థిక లోటు ఏర్పడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన రాజకీయ అనుభవాన్నంతా ఉపయోగించి రాష్ట్రానికి విరివిగా పరిశ్రమలు రాబట్టేందుకు, తద్వారా యువత, ప్రజలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, ఎండీఓ కొండన్న, మండల కన్వీనర్ మైలేశివశంకర, బుట్టి నాగభూషణంనాయుడు, సలాంఖాన్, చిట్టిబాల రాజారెడ్డి, మైలే రామచంద్ర,నరసింహులు, డీలర్లు మైలే శంకర, నాగరాజు, దుద్దుకుంట గెన్‌రెడ్డి, మంజునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఫించన్లను పంపిణీ చేస్తున్న ఎమెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# రైతుల కోసం ఏమి ఆలోచించాలి

- రైతుకు కన్నీళ్లు తప్ప మిగిలింది ఏమీ లేదు..
- ప్రాజెక్టు అనంత ఏమైందో చెప్పండి..
- విద్యను పేదలకు దూరం చేసే కుట్ర చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం
- మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్



మాట్లాడుతున్న మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ తదితరులు

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి**

కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేశాయో.. ఏమి ఆలోచించాయో చెప్పాలని, ప్రతి ఏడాది రైతులకు కన్నీళ్లే తప్ప మిగిలింది ఏమీ లేదని, రబి సీజన్ ప్రారంభమైనా కూడా ప్రభుత్వాలు రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని మాజీ పిసిసి అధ్యక్షులు , మాజీ మంత్రి శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నిత్యం కరువు కాటకాలతో రైతు వ్యవసాయం చేస్తున్నాడని, ఈ ఏడాది అనంతపురం జిల్లాలో సుమారు నాలుగు లక్షల హెక్టార్లలో వేరుశనగ నష్టం వాటిల్లిందన్నారు. హెక్టారుకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం అందించి వేరుశనగ రైతును ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇంత వరకు రైతులకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. రైతు సమస్యలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. నూరు శాతం సబ్సిడి ఇచ్చి రైతును అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. సమగ్రాభివృద్ధి కోసం రూపొందించిన ప్రాజెక్టు అనంత ఏమైందో చెప్పాలన్నారు. అలాగే వరద బాధితుల కోసం కేంద్రం నుంచి ఎన్ని వేల కోట్లు తెచ్చారో చెప్పాలన్నారు. కేంద్రంతో పోరాడి ప్రత్యేక తరగతి హోదాను తీసుకురావాలన్నారు. ఒకవైపు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే, ప్రభుత్వం విద్యను పేదలకు దూరంచేసి కుట్ర చేస్తోందన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కాపు గాజులవాసు, రాంచరణ్ యాదవ్, ఓబిరెడ్డి,కొండా రెడ్డి, శర్మాస్ వలి, నిశాంత్‌రెడ్డి, సరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫించన్ సొమ్ముతో పరారైన సచివాలయం ఉద్యోగి



ఇనాయతుల్లా (ఫైల్‌ఫోటో)

**విడపనకల్లు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఏపిలో పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. అయితే వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ అందించాల్సి న సచివాలయం ఉద్యోగి ఆ డబ్బులు తీసుకుని పరారయ్యాడు. అనంతపురంకు చెందిన హెచ్‌డికె ఇనాయతుల్లా విడపనకల్లు గ్రామ సచివాలయం-2లో గ్రామ సర్వేయర్‌గా పనిచేస్తున్నారు. గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సౌమ్యమిశ్రా ఈ నెల 30వతేదీ సాయంత్రం పెన్షన్ పంపిణీకి సంబంధించి విడపనకల్లు క్లస్టర్ 4, 10కి సంబంధించి మొత్తం 57 మంది లబ్దిదారులకు గాను 2.52 లక్షల రూపాయలను హెచ్‌డికె ఇనాయతుల్లాకు అందచేశారు. 1వతేదీ ఉదయం 7 గంటలకు ఫించన్ పంపిణీ చేయాల్సి వుండగా హెచ్‌డికె ఇనాయతుల్లా 1వతేదీ అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో అధికారులు ఉదయం 7.30 గంటలకు అతని నెంబర్‌కు కాల్ చేయగా అతని భార్య ఫోన్‌లో అందుబాటులోకి వచ్చి తన భర్త ఉదయం 4.30 గంటలకు పెన్షన్ పంపిణీ కోసమై ఇంటి నుండి వెళ్లినట్లు ఫోన్ ఇంటిలోనే మర్చిపోయి వెళ్లినట్లు తెలిపింది. కానీ 10.30 గంటలకు కూడా ఆఫీస్‌లో గాని ఇంటిలో గాని అందుబాటులోకి రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాష పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్ తెలిపారు.


మానవత తరిమెల అమర్‌నాథ్‌రెడ్డికి జాతీయ స్థాయి ప్రశంస

సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు ఇంటర్వ్యూలు

3 ➤

దసరా పండుగ సందర్భంగా 210 ప్రత్యేక బస్సులు ఏర్పాటు

4 ➤

02ATP27_02ATP27.qxd 01-10-2024 PM 10:18 Page 1



## ఎక్సైజ్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ రఫి

కంబదూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎక్సైజ్ సిఐ మ్మద్ రఫి

కంబదూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ నూతన సిఐగా మంగళవారం మహ్మద్ రఫి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. గతంలో కంబదూరులో సిఐగా పని చేసిన తక్కి బాషా కర్నూలు జిల్లా కోవెలకుంట్ల ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీకాగా, ఆయన స్థానంలో కర్నూలు జిల్లాలో ఇంటెలిజెన్స్‌లో పని చేస్తున్న మహ్మద్ రఫి సిఐగా బాధ్యతలు చేపట్టారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కంబదూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను మంగళవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మధుమోహన్ ఆధ్వర్యంలో సన్మాన గ్రహీతలు మారెప్ప, విజయ్‌కుమార్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు బాలకిషన్, ఎంపిడిఓ సల్మాన్, ములుకనూరు ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరప్ప, మండల యూనిటీఎఫ్ అధ్యక్షులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత మృతి నివాళులు అర్పించిన పలువురు నాయకులు

శెట్టూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో టిడిపి నాయకులు బోయ విజయ్(30) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ మ ఆజీ జడ్పిటిసి గురు ప్రసాద తన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నారు. మృతుని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కుమార్ ఇమ్రాన్ ఖాన్, నవీన్, వన్నూరుస్వామి, కలిసి మృతి చెందిన వ్యక్తికి నివాళులు అర్పించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బ్రహ్మసముద్రం విధ్యార్థిని ఎంపిక

బ్రహ్మసముద్రం అక్టోబర్ 01 ప్రభాతవార్త,


రాష్ట్రస్థాయికి ఎంపికైన విధ్యార్థినితో ఉపాధ్యాయులు

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల విధ్యార్థిని జి.శివలింగమ్మ యస్‌జియఫ్ అథ్లెటిక్స్ 1500 మీటర్ల పరుగు పందెంకు జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు ప్రదానోపాధ్యాయుడు చంద్రమౌళి,పిఈటి ఇబ్రహీం, తెలియజేశారు. త్వరలో శ్రీకాకుళంలో జరగబోయె రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.విధ్యార్థినిని ఉపాధ్యాయులు ప్రశంశించారు.

## మండల వ్యాప్తంగా యన్ఆర్‌జియస్ గ్రామసభ

బ్రహ్మసముద్రం అక్టోబర్ 01 ప్రభాతవార్త,

మంగళవారం మండల వ్యాప్తంగా మహాత్మాగాంధి జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా ప్రజలకు అవసరమైన ఉపాధి కల్పించి గ్రామస్థాయిలో ప్రజలతో గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి ఉపాధిహామి పథకంను పరింత మెరుగుపరచడంలో భాగంగా నిర్వహించు గ్రామసభలకు గ్రామస్థాయి తెదేపానాయకులు ప్రజలు పాల్గోని సభను విజయవంతం చేయాలని ఉపాధి సిబ్బంది అధికారులు తెలిపారు.

## మండలస్థాయి చెకిముకి ట్యాలెంటెడ్ టెస్టులో గురుకుల విధ్యార్థులు ప్రతిభ

బ్రహ్మసముద్రం అక్టోబర్ 01 ప్రభాతవార్త,


విధ్యార్తులకు ప్రశంశా పత్రాలు అందిస్తున్న దృశ్యం

మండలస్థాయి జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో చెకిముకి ట్యాలెంటెడ్ టెస్టులను జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు చన్నమల్ల అధ్యక్షతన ప్రశాంతంగా నిర్తహించారు. మండలస్థాయి చెకిముకి టెస్టులో గురుకుల పాఠశాల విధ్యార్థులు ముగ్గరు విధ్యార్థినిలు జిల్లాస్థాయికి ఎంపిక అటునట్టు తెలిపారు.ఈ టెస్టుల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారిని గుర్తించి వారున్నతశిఖరాలకు చేర్చుడమే జనవిజ్ఞాన వేదిక ముఖ్య ఉదేధశం అని అన్నారు.విధ్యార్థులకు ప్రశంశా పత్రాలు అందించారు.

## 97 శాతం ఫెన్షన్‌ల పంపిణీ చేసిన అధికారులు

బ్రహ్మసముద్రం అక్టోబర్ 01 ప్రభాతవార్త,


ఫించన్‌లు పంపిణీచేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా యన్‌టిఆర్ బరోసా ఫెన్షన్‌లు అధికారులు 97 శాతం పంపిణి చేశారు. మండల వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులతో అధికారులు ఫెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంను ఉదయం నుండి సాయంత్రంవరకు పంపిణీచేశారు. మండం లోని వేపులపర్తి గ్రామంలో పీడి విజయలక్ష్మీతో కలిసి ఎంపిడీఓ దాసానాయ క్,ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు,పంఛాయితీ కార్యదర్శి సత్యమ్మ,కన్వినర్ శ్రీరాములు,గొంచిరెడ్డిపల్లి వన్నూరుస్వామి,కోనాపురం మల్లికార్జున,వేపులపర్తి తెదేపా నాయకులతో కలిసి అబ్దిదారులకు ఫెన్షన్‌ల పంపిణీ చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సిఐ

హిందూపురం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త


బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ లక్ష్మిదుర్గయ్య

హిందూపురం ఎక్సైజ్ సిఐగా లక్ష్మిదుర్గయ్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సెబ్ సిఐగా లక్ష్మిదుర్గయ్యకు పనిచేసిన అనుభవం వుంది. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ వున్న సిఐ బదిలీపై వెళ్లడంతో లక్ష్మిదుర్గయ్యను ఎక్సైజ్ సిఐగా ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది లక్ష్మిదుర్గయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## లేపాక్షిలో చెకుముకి పరీక్ష

లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త


సర్టిఫికెట్ అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్ర మైన లేపాక్షిలోని నీలం సంజీవరెడ్డి ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి జనవిజ్ఞానవేదిక మండల అధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి హనుమంతు సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం

లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త


ఆలయాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయం దసరా ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో లేపాక్షి ఆలయాన్ని మంగళవారం శుభ్రం చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. అదేవిధంగా మండలంలోని అధికారులను దసరా ఉత్సవాలకు ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆహ్వానించారు.

## నాయనపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త


పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

మండలంలోని నాయనపల్లి గ్రామంలో మొక్కజొన్న పంటలో ఏడిఏ అల్తాఫ్‌అలీ ఖాన్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ మొక్కజొన్న పొలంలో పంటను ఆశించే కత్తెర పురుగు నివారణ చర్యలు, ఎరువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ప్రధానంగా నానో యూరియా, నానో డిఏపి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఎరువుల వాడకం వల్ల రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలన్నారు. వ్యవసాయాధికారి శ్రీలత మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ పంట నమోదు, ఈకెవైసి ఈ రోజుతో ముగియనుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరి కల్చర్ అధికారి చంద్రమోహన్, పశుసంరక్షణశాఖ అధికారి జయశ్రీ, ఉద్యానవన విస్తరణాధికారి లక్ష్మినారాయణ, సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది శ్రీరాములు, మాజీ జెడ్‌పిటిసి రామాంజనమ్మ, మాజీ సర్పంచు సదాశివారెడ్డి, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోటీలకు ఎన్నికైన కణేకల్లు విద్యార్థులు

కణేకల్లు, అక్టోబర్ 01 ప్రభాతవార్త:


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మండల కేంద్రం లోని జడ్పిహెచ్‌ఎస్ బాయ్స్ స్కూల్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టెస్ట్ మంగళవారం నిర్వహించారు. కణేకల్లు మండలానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన్నారు. ఇందుకు గవర్నమెంట్ మేనేజ్మెంట్ తరుపున జడ్పిహెచ్‌ఎస్ గర్ల్స్ పాఠశాలకు సంబంధించిన కే. అర్చన, ఎస్. బుష్రా, ఎస్.సుష్మ, విద్యార్థినులు మరియు ప్రైవేట్ మేనేజ్మెంట్ తరుపున అయోధ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సంబంధించిన బి.రోహిత్, ఎం.గణేష్, కే.ఉదయ్, సింహ విద్యార్థులు మండల విజేతులుగా నిలిచి డిస్టిక్ లెవెల్‌కు సెలెక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్‌ఎస్ బాయ్స్, హెచ్ ఎం. ఫజ్జు నిషా, జడ్పిహెచ్‌ఎస్ గర్ల్స్ హెచ్‌ఎం ఎం.మల్లికార్జునరావు, ఇంగ్లీష్ అసిస్టెంట్ దావూద్ ఏపిఎస్‌డబ్ల్యు ఆర్‌ఎస్ సైన్స్ టీచర్ లక్ష్మీనారాయణ, సి.ఆర్‌ఎంటి మరియు జీవి మండల కన్వీనర్ డి.రాజేష్ తదదితరులు పాల్గొన్నారు.

## ఫించన్లు పంపిణీ


ఫించన్లు పంపిణీ చేస్తున్న మహిళా పోలీస్ శ్వేత

డి.హీరేహాళ్, అక్టోబర్ 01 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఫించన్లను సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ శ్వేత ఆ కాలనీకి చెందిన ముల్లా ఖాసీంతో కలిసి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కోటలో వేకువ జామునే అవ్వ తాతలకు, వికలాంగులకు, అర్హులైన తదితరులకు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నందిని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంజేపి గురుకుల విద్యార్థులు ఎంపిక

డి.హీరేహాళ్, అక్టోబర్ 01 ప్రభాతవార్త:


ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.రామాంజనమ్మ సహకారంతో పాఠశాల సీనియర్ సహాయకులు సైన్స్ ఉపాధ్యాయులు నాగరాజు, తెలుగు పాఠశాల సహాయకులు ఉరుకుందప్ప, యుటిఎఫ్ మండల నాయకులు, అద్యక్షులు ఆర్.మోహన్‌బాబు, ప్రధాన కార్యదర్శి జి.రామాంజినేయులు ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చెకుముకి సైన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరించిన మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థుల టీం ప్రథమ స్థానంలో నిలిచి అక్టోబర్ 27వ తేదీన జిల్లా సైన్స్ చెకుముకి పరీక్షకు ఎంపికైనటున్ల యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల యాజమాన్యానికి, ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం డి.హీరేహాళ్ ఉన్నత పాఠశాల సీనియర్ సహాయకులు నాగరాజు, మడెనహళ్లి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకోబ్‌రావులు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా జరిగే సైన్స్ పరీక్షల ద్వారా, విద్యార్థుల్లో సైన్స్‌పట్ల అభిరుచితో పాటు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకుంటారని, పోటీ పరీక్షలు ద్వారా విద్యార్థులోన్ల ఉన్న సృజనాత్మకమైన నైపుణ్యాలు పెంపొందించడానికి, జనరల్ నాలెడ్జ్, కరెంటు అఫైర్స్ విభాగాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన పాఠశాల టీం ఒకరికొక్కరు ఆలోచనలు పంచుకొని చర్చించుకుని సమాధానాలు కనిపెట్టే విధంగా ప్రశ్నాపత్రం ఉండం వలన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించడానికి పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి విద్యార్థుల్లో ప్రేరణ కలిగించడానికి ఈ చెకుముకి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ చెకుముకి పరీక్షలు జనవిజ్ఞాన వేదిక అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాయదుర్గం తాలుకా నాయకులు జగదీష్ నిర్వహణలో జరిగాయన్నారు.

## కబడ్డి పోటీల్లో పులకుర్తి విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపిక

డి.హీరేహాళ్, అక్టోబర్ 01 ప్రభాతవార్త:


జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నియోజకవర్గం స్థాయిలో జరిగిన అండర్ -14 కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు జి.మర్రియమ్మ పేర్కొన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారిలో 9వ తరగతి చదువుతున్న కె.కీర్తి, 8వ తరగతి చదువుతున్న కె.అనిత తోపాటు యోగా నంద, 9వ తరగతి నుండి టి.ధనలక్ష్మి, 6వతరగతి చదువుతున్న టి.హులిగమ్మ మరియు ఆర్.కీర్తన ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను క్రీడా ఉపాధ్యాయులు ఎం.అనిత మరియు ఏ.సిద్దయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.మర్రియమ్మ, పాఠశాల కమిటి ఛైర్మెన్ కె.బసవరాజు, పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్థులు అభినందించారు.

## అనుమానాస్పద స్థితిలో మున్సిపల్ కార్మికుడు కొల్లారి మృతి

రాయదుర్గం, అక్టోబర్ 01 ప్రభాతవార్త:


సంఘటనా స్థలంలో అనుమానాస్పద స్థితిలో పడిఉన్న కొల్లారి మృతదేహం

పట్టణంలోని పురపాలక సంఘంలో పనిచేస్తున్న కొల్లారి (42)అనే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొల్లారి ఆదివారం మధ్యాహ్నం రెండుగంటల నుండి కొల్లారి కనుబడలేదని బంధువులు పోలీస్‌స్టేషన్లో మిసింగ్ కేసు కూడా నమోదుచేసినట్లు తెలిపారు. కొల్లారి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులతో పాటు పలు షార్ట్ ఫిలింమ్స్ కూడా తీసేవాడన్నారు. అయితే మంగళవారం మధ్యాహ్నం పట్టణ సమీపంలోని గౌడా లేఅవుట్ వద్ద నిర్మాణదశలో ఉన్న ఓ ఇంట్లో కొల్లారి మృతదేహన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మున్సిపల్ కార్మికులు, పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహన్ని పరిశీలించారు. కొల్లారి ఎలా మృతి చెందాడో పోలీసులు గుర్తించాలని పలువురు మున్సిపల్ కార్మికులు విజ్ఞప్తి చేశారు. కార్మికుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆసుపత్రికి చేరుకుని మృతుని బంధువులను పరామర్శించారు. కొల్లారి మృతిపట్ల పలు అనుమానాలు వ్యక్తమౌతున్నట్లు బంధువులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ... ఒక్కరు మృతి...ముగ్గురికి తీవ్ర గాయాలు

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త:


ఘటనా స్థలంలో మృతి చెందిన బొమ్మన్న

మండల పరిధిలోని టి.వీరాపురం గ్రామ సమీపాన మంగళవారం సాయంకాలం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో ఒక్కరు మృతి చెందగా మరో ముగ్గరు తీవ్ర గాయాలపాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు రెండు ద్విచక్ర వాహనాల ఢీ కొన్న ఘటనలో ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామానికి చెందిన బొమ్మన్న(52) అక్కడిక్కడే మృతి చెందగా మరో ముగ్గరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు మృతుడు బొమ్మన్న కర్ణాటకలోని గౌరసముద్రం మారెమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మవారిని దర్శినం చేసుకొని తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా టి.వీరాపురం సమీపాన అదే గ్రామానికి చెందిన ఆంజినేయులు మరో వ్యక్తి ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో బొమ్మన్న మృతి చెందగా ఆయన భార్య మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. వీరిని వెంటనే స్థానికులు గమనించి రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కేటిఎస్‌లో ప్రపంచ వృద్ధుల దినోత్సవం

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త:


వృద్దులకు బెడ్‌సీట్లు, బ్రెడ్లు, పండ్లు అందిస్తున్న ప్రిన్సిపల్

ప్రపంచ వృద్దుల దినోత్సవం సందర్బంగా మరియు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్.రఘురామమూర్తి మరియు బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు రామకృష్ణ వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడ ఉన్న వృద్దులకు బెడ్‌సీట్లు, బ్రెడ్లు, పండ్లు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి వృద్దులతో అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు మమేకమై వారి సాధక బాధకాలను విని వారు వృద్ధాశ్రమంలో చేరడానికి వెనుకనున్న కారణాలను తెలుసుకొని వారి బాధలను సహృదయంతో విని వారిని ఓదార్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని, ఆరోగ్యాన్ని గురించి సలహాలు ఇచ్చారు. అనంతరం వృద్ధాశ్రమం మేనేజర్ సురేష్ కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బందికి మరియు విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు బాబు, బాల నరసింహులు, పరీషా, విజయకుమార్, పరీషా, పాలరాజు, రఘు, లీలావతి, నాగమణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ, జి.కోదండరాములు, దొడ్డ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వృద్దుల దినోత్సవం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



వృద్దుల అంతర్జాతీయ దినోత్సవ సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు

సమాజం కోసం విలువైన సేవలు అందించడమే కాకుండా సంతానాన్ని అభివృద్ధి చేసి వారిని కూడా సమాజానికి ఉపయోగపడేలా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది అసలు ఉడిగిన వేళ వయోవృద్దులను ఊసడించుకోవద్దని, వృద్దులను సమాజ సంపదగా గుర్తించాలని, వృద్దులను జీవిత ముగింపు దశలో అదరించేందుకు ప్రభుత్వాలు ప్రతి మండలానికి ఒక వృద్ధ వసతి గృహం ఏర్పాటు చేసి, వృద్దులు అనాథలుగా చూడకుండా అదుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వృద్దుల దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్వర్యంలో స్థానిక పెన్షనర్ల భవన్‌లో వృద్దుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందు పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించి అంభేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి తల్లితండ్రులను అనాధలను చేయవద్దని, వృద్దులను గౌరవించాలని నినాదాలు చేసారు. అనంతరం పెన్షనర్ల భవన్‌లో జ్యాతిప్రజ్వలనతో ప్రారంభమైన వృద్దుల దినోత్సవ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వెంకటరమణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పెన్షనర్ల భవన్ అధ్యక్షులు శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు అంజినప్ప,జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి విజయరాఘవన్, అర్గనైజింగ్ కార్యదర్శి రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శి ఖాసిం,హనీఫ్, నారాయణస్వామి,విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు,జిల్లా వయోవృద్దుల సంక్షేమ శాఖ సంచాలకులు అబ్దుల్ రసూల్, శ్రీఅక్కమ్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షురాలు మహాదేవమ్మ తదితరులు పాల్గొన్నారు. సరోజమ్మ కళాబృందం కుటుంభంలో వయో వృద్దులు పడుతున్న అవస్థలపై ప్రదర్శించిన“పండుటాకులు” అనే స్కిట్ అలరించింది. అనంతరం వివరాలు నమోదు చేసుకున్న పేద వయోవృద్దులకు దుస్తులు,దుప్పట్లు, చీరలు,వినికిడి యంత్రాలు, చేతికర్రలు అందజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెన్షనర్లు,పట్టణ వయోవృద్దులు పాల్గొన్నారు.

## గిరిజన ఫ్యామిలీని పరామర్శించిన మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్

గోరంట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త


మృతుల చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి

గోరంట్ల మండలం దిగువగంగంపల్లి తాండాలో పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబాన్ని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ మంగళవారం పరామర్శించారు. ఆదివారం తెల్లవారుజామున అకాల వర్షం కారణంగా పిడుగుపాటుతో భార్యాభర్తలైన దశరథినాయక్, దేవిబాయి మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ మండల నాయకులతో కలిసి దిగువగంగంపల్లి గ్రామానికి చేరుకుని దశరథినాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి అధైర్యపడవద్దు మీకు అండగా వుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, మాజీ సర్పంచు పెయ్యాల శివారెడ్డి, మాజీ మండల అగ్రిఅడ్వైజరీ ఛైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు నార్శింపల్లి రఘురాంరెడ్డి, జొన్న ఆంజనేయులు, గుంతపల్లి జయచంద్రారెడ్డి, దిగువపల్లి జనార్ధన్‌రెడ్డి, శంకర్‌నాయక్, అరుణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో సామాజిక ఫించన్ల పంపిణీ

గుంతకల్లు, అక్టోబర్ 1 ప్రభాతవార్త


ఫించన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పట్టణంలో పండుగ వాతావరణంలో సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని 12వవార్డు కోదలవీధిలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక ఫించన్లను టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి ఇంటింటికి తిరిగి ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఫించన్లు పెంచి అందిస్తున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సామాజిక ఫించన్లతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల జీతాలను సకాలంలో అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, పట్టణాధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు కృష్ణారెడ్డి, ఆమ్లేట్ మస్తాన్, గుమ్మనూరు వెంకటేష్, తలారి మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

04ATP01_04ATP01.qxd 01-10-2024 PM 11:32 Page 1



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు

## - మరో 10 ఏళ్లు సిఎంగా చంద్రబాబు ఉంటారు - ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డితో కలసి మంగళవారం ఎమ్మెల్యే సింధూరరెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని శేషయ్యగారిపల్లి, కొండకమర్ల, ఓడీచెరువు తదితర చోట్ల లబ్ధిదారులకు పింఛన్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూరరెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధిని కాంక్షించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ఉండడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. సంపదను సృష్టించి సంపద పంచేలా అయన చర్యలు చేపడుతున్నారన్నారు. మరో 10 సంవత్సరాలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే దేశంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతారన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలన అవినీతి మయం అన్నారు. రివర్స్ టెండరింగ్ విధానం ద్వారా రివర్స్ పాలన చేశారన్నారు. ఎన్ని కష్టాలు, అవాంతరాలు ఎదురైనా ఇచ్చిన హామీలు నేర్చగల సమర్థుడు చంద్రబాబు అన్నారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలను అమలకు అడుగులు పడుతున్నాయని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కొండకమర్ల దిగువకాలనీకి చెందిన టిడిపి కార్యకర్త రవీంద్ర తల్లి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిలు రవీంద్ర ఇంటికి వెళ్లి అతన్ని ఓదార్చారు.



పింఛన్ కానుక అందచేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రూ 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, రాష్ట్ర బిసి సెల్ అంజినప్ప, తుమ్మల మహబూబ్‌బాష, జౌళి బాబా, చౌట కిష్టప్ప, బొడ్డు జయన్న, నాయకులు రాజారెడ్డి, బడిసం రామాంజినేయులు, జాకీర్ అహ్మద్, గంగాద్రి, కొండే ఈశ్వరయ్య, మస్తానమ్మ, సంతగేట్ రామాంజినేయులు, షాను, మహేశ్వర్‌రెడ్డి, చాంద్‌బాష, అబ్లూహుసేన్ తదితరులు ఉన్నారు.

# దసరా పండుగ సందర్బంగా 210 ప్రత్యేక బస్సులు ఏర్పాటు

## - అనంతపురం రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రయాణీకుల సౌకర్యార్థం ఏపిఎస్ఆర్టీసి దసరా సందర్భంగా 210 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఏపిఎస్ఆర్టీసి అనంతపురం రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో వుంచుకుని అక్టోబర్ 4 నుండి 11 వరకు అదేవిధంగా తిరిగి వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం అక్టోబర్ 13 నుండి 16వతేదీ వరకు 100 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో బెంగుళూరు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం 48 బస్సులు, తిరిగి ప్రయాణీకులకు 41 బస్సులు, మొత్తం 89 బస్సులు బెంగుళూరు రాకపోకలు కొనసాగిస్తాయన్నారు. విజయవాడకు వెళ్లే ప్రయాణీకులకు 6 బస్సులు, తిరిగి ప్రయాణం చేసే వారికి 7 బస్సులు, మొత్తం 13 బస్సులు, తిరుపతికి 6 బస్సులు, తిరుగు ప్రయాణం చేసే వారికి 7 బస్సులు, మొత్తం 13 బస్సులు, ఒంగోల్, నెల్లూరు ప్రయాణీకుల కోసం దసరా ముందు 4 బస్సులు, తరువాత 7 బస్సులు మొత్తం 11 బస్సులు, హైదరాబాద్ సర్వీస్‌లో భాగంగా దసరా ముందు 45 బస్సులు, తరువాత 35 బస్సులు మొత్తం 80 బస్సులు నడపడానికి ప్రణాళిక చేస్తున్నామన్నారు. చెన్నై వెళ్లే ప్రయాణీకుల కోసం 4 బస్సులు, దసరా తరువాత ప్రయాణం చేసే వారికి 6 బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రయాణీకులు ఆర్టీసి సౌకర్యాలను వినియోగించుకుని సుఖమైన ప్రయాణాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ప్రైవేటు బస్సులను ఆశ్రయించకుండా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆర్టీసి ఈ సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. ఈ సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. వెంటనే ప్రయాణీకులు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. కావునా ప్రయాణీకులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



సుమంత్ ఆర్ ఆదోని

# తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డు అపవిత్రం సమగ్ర విచారణ చేయాలి

అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డు అపవిత్రం జరిగిన విషయంలో సమగ్ర విచారణ చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ దేశ వ్యాప్త నిరసన కార్యచరణలో భాగంగా అక్టోబర్ 1వ తేదిన వివిధ కుల సంఘాల, విద్యార్థి సంఘాలు, దేవాలయ కమిటీలు, భక్తులు ఎక్కువగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నగరంలోని సప్తగిరి సర్కిల్ నుంచి ప్రారంభమైన కలెక్టరేట్ వరకు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు అనంతపురం జిల్లా కలెక్టర్‌జాయింట్ కలెక్టర్ ద్వారా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి లడ్డులో కల్తీ చేయడం హిందూ మనోభావాలను దెబ్బతీసాయన్నారు. దేవస్థానాలలో అన్యమతాలకు ప్రవేశం లేకుండా చూడాలని కోరారు. ర్యాలీలో గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, మధుసూధన్‌గుప్తా, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, కౌసల్య, వేణుగోపాల్ విహెచ్‌పి శాఖ కార్యదర్శి, ఆత్మ విధానంద స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, బి.విజ య్‌కు మార్ హిమాకర్ డా.రా మ్మూర్తి ప్రాంత సేవా ప్రముఖ్, విశ్వహిం దూ పరిషత్ రవి కుమార్జిల్లా ఉపాధ్యక్షులు, విశ్వ హిందూ పరిషత్ తాళంకి వెంకట రత్నమయ్య, జిల్లా సహకా ర్యదర్శి విశ్వహిందూ పరిషత్ కెవి రమణబాబు, జిల్లా సహాయ కార్యదర్శి, విశ్వ హిందూ పరిషత్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

# నిరుపేదల బతుకులకు పెన్షన్..ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

.ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బుధవారం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అర్హులైన లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను అవ్వాతాతలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో వృద్దులకు పిఛన్లు 3వేలు మాత్రమే ఇచ్చారని, కానీ ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచి వృద్దులు, వితంతువులు, వికాలంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, నాయకులు రవీంద్రారెడ్డి, సర్పంచు రామాంజినేయులు, ఫోటో స్టూడియో రాజు, డీలర్ హనుమంతరావు, హర్షారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వృద్దులకు పెన్షన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం అక్టోబర్ 1 ప్రబాతవార్త

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం అండగా ఉందని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అదికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు కార్యక్రమం చేపట్టి పేదలకు అండగా నిలిచిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంటి పెద్దకొడుకుగా కుటుంబానికి భరోసా ఇచ్చారన్నారు.ప్రతి నెల 1వతేది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో పేదలకు పండుగ పర్వదినం అన్నారు.అనంతరం గ్రామంలోని నాగప్ప ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలో కి చేరారు,వారికి ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వారివెంట ఎంపీపీ దాసరి సునీత, సర్పంచు చిరుతల మల్లికార్జున,మండల తహశీల్దార్ పుణ్యవతి,ఎంపిడిఓ తేజోత్స్న, టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి,పసుపుల హనుమంతురెడ్డి,మాజి మండల కన్వీనరు దండువారిపల్లి ఆదినారాయణ,టిడిపి అధికార ప్రతినిది ఓబులపతి,రవీంద్ర,బుల్లే నారాయణస్వామి, జొన్నరామయ్య,రాము,రమేష్,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు అన్నేరి కిరణ్‌కుమార్,గొట్లూరు నరేష్, గోవిందురెడ్డి,ఎర్రిస్వామి, సాకే ముని,మునేంద్ర,ఆదిశేషు,సుధాఖర్,తదితిరులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ,

# పత్తిపంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

## - డ్రోన్ ద్వార పురుగు మందు పిచికారీపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర.



పత్తిపంటను పరిశీలిస్తున్న ఏడిఎ వెంకటరాముడు, వ్యవసాయ శాస్త్రవేత్తలు.

పామిడి, అక్టోబర్ 01 ప్రభాతవార్త

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో బాగంగా మండల పరిదిలోని నీలూరు తంబళ్ళపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంటలను మంగళవారం రైకులకుంట ప్రాంతీయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర్‌రావు, డాక్టర్ లక్ష్మన్, గుత్తి ఏడిఎ వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధరలు పరిశీలించారు. డ్రోన్ ద్వార పురుగు మందుల పిచికారీపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలో గులాబీరంగు పురుగు రాకుండా లింగాకర్షక బుట్టలు 1 ఎకరానికి 10 బుట్టలు పెట్టుకోవాలని సూచించారు. పత్తిలో అంప్లిగో క్లోరంత్రానిలిప్రోల్ 10 శాతం, ల్యాండా సైహలోత్రిన్ 5 శాతం జడ్సీ 100 ఎంఎల్ 200 లీటర్ల నీటికి 1 ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. కొర్ర తక్కువ కాలపరిమితి కలిగిన గరుడ, సూర్యనంది రకాలు ఆముదంలో ఐసిహెచ్-5,6, ఐసిహెచ్-66 రకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, విఏఎ చందన, ఎంపీఈఓ రామాంజనేయులు, ఆయాగ్రామాల రైతులు అశ్వర్థ, హరీష్, వెంకటేష్, దేవేంద్రరెడ్డి, జయరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, జయన్న, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ లీడర్‌షిప్ అవార్డుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఎంపిక

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అక్టోబర్ 2న భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ వారు యూకెలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2న గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డుకు అమిలినేని సురేంద్ర బాబు ఎన్నికయ్యారు. యుకెలో ప్రతి సంవత్సరం గాంధీ జయంతిరోజు ఈ వార్డు ప్రధానం చేస్తారు. ప్రపంచ దేశాల నుంచి వారు ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శాఖరాలు అధిరోహించిన వారికి, సమాజానికి విశిష్ట సేవలు అందించిన 125 మందికి పైగా భారతీయులకు అక్టోబర్ రెండున గాంధీ జయంతి రోజు మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు అందజేస్తారు. ఈ విష్ట అవార్డుకు భారతదేశంలోని నిర్మాణ రంగంలో, సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్న ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆక్స్‌ఫర్డ్ యూనిరవ్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు మేధావుల మధ్యన మహాత్మా గాంధీ జాతీయ పురస్కారం అందుకోనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

# మెడికల్ కళాశాలలో స్వచ్ఛతహీ సేవా

## - కార్యక్రమంలో అన్ని విభాగాల హెచ్ఓడిలు

## - ప్రతిజ్ఞ చేయించిన ప్రిన్సిపాల్ ఎస్.మాణిక్యరావు







స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో 14వ రోజులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని అన్ని విభాగాల హెచ్ఓడిలతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య విద్యార్థులకు భారత దేశ క్రీడా యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని జాతీయ సేవా పథకం నుంచి పంపించిన పంపి క్యాప్స్, పెన్, డైరీ, గ్లౌజులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు చేతుల మీదుగా అందరికీ అందించారు. డాక్టర్లు వైద్య విద్యార్థులతో కలిసి కొబ్బరి చెట్లు,మామిడి చెట్లు సపోటా చెట్లు, జామ చెట్లను మెడికల్ కళాశాలలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో ఆవరణంలో నాటారు. ఆ తరువాత ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచార్య మాణిక్యరావు ఆదేశాల మేరకు పాతూరు కూరగాయల మార్కెట్ యార్డులో స్వచ్ఛతహి ఈ సేవా కార్యక్రమంలో భాగంగా 110 కెజిల చెత్తను ఏరి, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మున్సిపల్ వాహనంలో పార వేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌లు ఆచార్య డాక్టర్ నవీన్, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ సంసాద్‌బేగం, డాక్టర్ తెలుగు మధుసూధన్, హెచ్ఓడిలు డాడక్టర్ శంకర్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి, పరదేశీనాయుడు, 2కె21, 2కె22, 2కె23 బ్యాచ్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ బడుగు బలహీన వర్గాల స్పూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఉన్నత విద్యనభ్యసించిన లండన్ మహానగరంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రతిష్టాత్మకమైన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విశ్వవిద్యాలయాన్ని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సందర్శించారు. అనంతరం అంబేద్కర్ నివసించిన ఇంటిని ( ప్రస్తుతం మ్యూజియంగా మార్చిన) ప్రదేశాన్ని సందర్శించి అంబేద్కర్‌కి ఘన నివాళి అర్పించారు. ఆ మహనీయుడి ఆశయాలతో ముందుకు సాగుతున్నా మన్నారు. దేశానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను అమిలినేని సురేంద్రబాబు గుర్తు చేసుకున్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

**పద్మవిభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కదిరిలోని ఆర్యవైశ్య భవనంలో మంగళవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్కేయూనివర్సిటీ అధ్యాపకుడు, కళాకారుడు సుధాకర్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం. చిత్రంలో కదిరి ఎంఎల్ఏ కందికుంట వెంకటప్రసాద్ తదితర ముఖ్యులు ఉన్నారు.**





# ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

యల్లనూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలోని శ్రీలక్ష్మీవెంకటరమణస్వామి దేవాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి 4 వేల రూపాయల పెన్షన్ మొత్తాన్ని అందచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఫించన్ల పంపిణీలో భాగంగా ప్రతి నెలా 1వతేదీన అధికారులు లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి అవకతవకలు జరగకుండా ఫించన్ మొత్తాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రఘునాథ, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ వీరరాజు, ఏపిడి వెంకటరత్నం, డిప్యూటి తహశీల్దార్ బాష, టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, పంచాయతీ కార్యదర్శి గీత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్